



సార్లరావులపల్లిలో సీసీ రోడ్డు, నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి



సార్లరావులపల్లి తండాలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న సబితా ఇంద్రారెడ్డి

# బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి

- దేశానికి రోల్‌మోడల్ తెలంగాణ
- స్వర్ణయుగంలా సీఎం కేసీర్ పాలన
- సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు
- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- రూ.16.36కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

మహేశ్వరం, అక్టోబర్ 8: ప్రత్యేక విజన్‌తో మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నామని రాష్ట్ర విద్యావాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం మహేశ్వరం మండల పరిధిలోని తుమ్మలూరు, గంగారం, రామచంద్రగూడ, కోళ్లపడకల్, కల్వకోల్, పెండ్యాల, దుబ్బచెర్ల, పోరండ్ల గ్రామాల్లో రూ. 16.36కోట్లతో జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డితో కలిసి వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. తుమ్మలూరులో బతుకమ్మకుంట వద్ద జడ్పీ నిధులతో ఏర్పాటు చేసిన తెలుగు తల్లి విగ్రహాన్ని ప్రారంభించారు. అనంతరం పోరండ్లలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తూ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడపకూ అందించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన పల్లెప్రగతితో గ్రామాలు, పట్టణాలు ఎంతో ఆదర్శంగా మారాయని తెలిపారు. పల్లె ప్రగతితో గ్రామాల రూపురేఖలు మారాయని సంతోషం వ్యక్తం చేశారు. రైతు బంధు, రైతు బీమాతో సీఎం కేసీఆర్ రైతుల గుండెల్లో గూడు కట్టుకున్నారని అన్నారు. మిషన్ భగీరథ నీటితో మహిళల నీటి కష్టాలను తీర్చిన సీఎంకు మహిళలందరూ ఆశీర్వదించాలని కోరారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ సర్కార్‌ను ఆశీర్వదించాలని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధే పరమావధిగా భావించి అభివృద్ధికి కృషి చేస్తున్న నన్ను మీ ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీతా ఆంధ్యానాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరిగౌడ్, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, నియోజక వర్గం కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్, శివగంగ దేవాలయ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్‌గౌడ్, సర్పంచ్‌లు మద్ది సురేఖ కరుణాకర్‌రెడ్డి, థామస్‌రెడ్డి, సాలీ వీరానాయక్, స్లీవారెడ్డి, శివిరాజునాయక్, శకుంతల మహేందర్‌రెడ్డి, నారాయణ రెడ్డి, మంత్రి సంధ్యారాజేశ్, చంద్రశేఖర్‌రెడ్డి, మోతీలాల్ నాయక్, మెగావత్ రాజునాయక్, కంది అరుణ రమేశ్, ఎంపీటీసీలు, హనుమగల్ల చంద్రయ్య, తొంట స్వప్న రవీందర్, సువర్ణ రాంరెడ్డి, పెంటల రాయప్ప, సీనియర్ నాయకుడు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మీనాజ్ పటేల్, ఎస్కే ఆజాం, బండారు లింగం, జాన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అంబయ్య యాదవ్, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, పీఏసీఎస్ డైరెక్టర్లు కడమోని ప్రభాకర్, పొల్కం బాలయ్య, ఉపసర్పంచ్‌లు కటికల శ్రీహరి ముదిరాజ్, పోతుల నర్సింగ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళల సంక్షేమానికి ప్రభుత్వ కృషి

కందుకూరు, అక్టోబర్ 8 : మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలను మహిళలకు కానుకగా అందజేస్తున్నట్లు చెప్పారు. మండల పరిధిలోని సార్లరావులపల్లి తండాలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలకు బతుకమ్మ చీరలను ఇవ్వడంతో పాటు నేతన్నలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సీఎం కేసీఆర్ మహిళలను అన్ని విధాలుగా ఆదుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు రజిత ప్రవీణ్ నాయక్, మాజీ సర్పంచ్‌లు గోవర్ధన్ నాయక్, నర్సింహ, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మేఘనాథ్‌రెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు సొలిపేట అమరేందర్‌రెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, ఎంపీటీసీ కాకి రాములు, మల్లేశ్, రవి, లలిత కుమార్, ప్రశాంత్‌చారి, మాజీ డైరెక్టర్ పారిజాతం, బాలు, శేఖర్‌రెడ్డి, మహిళలు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బుచ్చిగూడ గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే

షాద్‌నగర్‌రూరల్, అక్టోబర్ 8: తెలంగాణ వచ్చాకే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని బుచ్చిగూడ, దూసకల్ గ్రామంలో ఆదివారం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి పాలనలో గ్రామీణ ప్రాంతాలను కేవలం ఓటు బ్యాంక్‌గా వినియోగించుకున్నారే తప్ప.. ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో నాడు గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు. తెలంగాణ వచ్చాక గ్రామాల దశ మారిందన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలు, తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించడంతో పాటు వాటి అభివృద్ధికి ప్రత్యేక నిధులను ప్రభుత్వం కేటాయిస్తున్నదన్నారు. బుచ్చిగూడ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు రూ. 30 లక్షలు, అంతర్గత మురుగు కాల్వ నిర్మాణ పనులకు రూ.25 లక్షలు, మట్టి రోడ్డు నిర్మాణం కోసం రూ.15 లక్షలు, దూసకల్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు రూ.20 లక్షలు, అంతర్గత మురుగు కాల్వ నిర్మాణ పనులకు రూ.7.5లక్షల వెచ్చిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు సులోచనమ్మ, మురళీధర్ రెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

#### అభివృద్ధితో మరింత సుందరంగా

షాద్‌నగర్‌టౌన్ : షాద్‌నగర్ మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో మున్సిపాలిటీ మరింత సుందరంగా మారుతుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మున్సిపాలిటీలోని 4వ వార్డు రాంనగర్‌కాలనీలో రూ. 57 లక్షలతో సీసీరోడ్డు, అంతర్గత మురుగుకాలువ పనులను జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, మున్సిపల్ చైర్మన్ నరేందర్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాండురంగారెడ్డి, వార్డు అధ్యక్షుడు బాలకృష్ణయాదవ్, నాయకులు రాము, వెంకటేశ్, రమేశ్, శ్రీరామ్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, హరి, కృష్ణయ్య పాల్గొన్నారు.

#### పల్లెల్లో ప్రగతి వెలుగులు

నందిగామ : పల్లె పల్లెనా ప్రగతి వెలుగులు నింపుతున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ అన్నారు. నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలో రూ. 25లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనం, రూ.12.50లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, సర్పంచ్‌లు కవిత, చంద్రారెడ్డి, స్వామి, పీఏసీఎస్ చైర్మన్ అశోక్, మాజీ చైర్మన్ విఠల్, నాయకులు జ్ఞానేశ్వర్, గోపాల్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు.

## బాతును చంపిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

ఆర్కేపురం/పహాడీషరీఫ్, అక్టోబర్ 8: ఎయిర్ గన్‌తో షూటింగ్ ప్రాక్టీస్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులు బాతును కాల్చి చంపిన ఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. శాలిబండకు చెందిన అఖిల్ అహ్మద్ జల్‌పల్లిలోని హుస్సేన్ ఫామ్ హౌస్‌లో వాచ్‌మన్. ఫామ్‌హౌజ్‌లో బాతులు, కోళ్లు, చిలుకలు పెంచుతున్నాడు. ఫలక్‌నామాకు చెందిన మహ్మద్ పహాద్(27), రక్షాపురంకు చెందిన అజ్మలుద్దీన్(35) ఇద్దరు వ్యక్తులు ఆదివారం ఉదయం 7.30కు ఫామ్‌హౌజ్‌కు వచ్చి ఎయిర్‌గన్‌తో షూటింగ్ ప్రాక్టీస్ చేస్తూ బాతును కాల్చి చంపారు. బాధితుడు అఖిల్ అహ్మద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుదాఘాతంతోస్క్రాప్ గోడౌన్‌లో అగ్నిప్రమాదం

ఆర్కేపురం/పహాడీషరీఫ్, అక్టోబర్ 8: విద్యుదాఘాతంతో స్క్రాప్ గోడౌన్‌లో అగ్నిప్రమాదం జరిగిన ఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. జల్‌పల్లి 16వ వార్డులో ఇమ్రాన్ స్క్రాప్‌గోడౌన్ నిర్వహిస్తున్నాడు. ఆదివారం రాత్రి 7.30గంటలకు గోడౌన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇండ్ల మధ్య గోడౌన్ ఉండటంతో సమీపంలోని ప్రజలు భయాందోళనకు గురయ్యారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఫైర్ ఇంజిన్‌ను రప్పించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు శ్రీకృష్ణ రాయబారం నాటక ప్రదర్శన

కందుకూరు, అక్టోబర్ 8 : ఈనెల 9న రాత్రి మండల కేంద్రంలోని టంకరి రాంరెడ్డి ఫంక్షన్ హాల్‌లో శ్రీ కృష్ణ రాయబారం పౌరానికి పద్య నాటాకాన్ని ఉచితంగా ప్రదర్శిస్తున్నట్లు బీఆర్‌ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పున్న భిక్షపతి తెలిపారు. రాత్రి 8గంటలకు ప్రదర్శించే నాటకంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతర కృషి

తుర్కయాంజాల్, అక్టోబర్ 8 : మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్‌లో రూ.35 లక్షలతో సీసీ రోడ్డు పనులకు వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరితతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న సూరెడ్డి కృష్ణారెడి, వసంత

## బతుకమ్మ చీరల పంపిణీ

ఆర్కేపురం/పహాడీషరీఫ్, అక్టోబర్ 8: సంస్కృతి సంప్రదాయాలను గౌరవించే గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని జల్‌పల్లి కో-ఆప్షన్ మెంబర్ సూరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. ప్రభుత్వం అందజేసే బతుకమ్మ చీరలను జల్‌పల్లి మున్సిపల్ కేంద్రంలోని రేషన్ దుకాణం వద్ద మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది, కమిషనర్ వసంతతో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మైనార్టీ అధ్యక్షుడు షేక్ అఫ్జల్, బీఆర్‌ఎస్ నాయకులు యూసుఫ్ పటేల్, దూడల సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ కాలనీ ఫేజ్- 1 నూతన కార్యవర్గం



బడంగ్‌పేట, అక్టోబర్ 8: పంచాయత్ రాజ్ టీచర్స్ కాలనీ ఫేజ్-1 నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేజ్-1 కాలనీ వాసుల సమావేశంలో సమస్యలపై చర్చించి.. కాలనీ అభివృద్ధికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొమ్మిడి జగన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జల్ల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా లక్ష్మణ్‌నాయక్, రమాకాంత్ రెడ్డి, కోశాధికారిగా నర్సింహారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఆర్.రవి నాయక్, కర్యవర్గ సభ్యులుగా ఎ.కృష్ణయ్య, ఎన్.కృష్ణయ్య, ఎస్.రాధాకృష్ణారెడ్డి, ఎం.రంజిత్, మదర్‌రెడ్డి, సలహాదారులు కేపీ నాయక్, రవినాయక్, పి.రామచంద్రం, జె.వెంకటయ్య, ఎన్.రాజ్ కుమార్, మూల హన్మంత్ రెడ్డి తదితరులను ఎనుకున్నారు.